ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phones: Editorial—74003
Office—Three Lines—72126
Reg. H. 309.
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం * *

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
క్యాజువల్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి 8-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు „ 2-00
కంపెనీ టెండర్లు, కోర్టునోటీసులు, „ 4-00
కంపనీ అధ్యక్షోపన్యాసాలు (సర్‌ఛార్జీ అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి
111998

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక సబ్జెంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	3-75	4-25	4-90
మూడు నెలలకు	11-00	13-00	14-50
అర్ధ సంవత్సరానికి	21-50	25-50	28-50
సంవత్సరానికి	42-00	50-00	56-00

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్, (ఆం.ప్ర.)

సంపుటి: 8 సంచిక 285 * సికిందరాబాద్ 23-7-1968 మంగళవారం * 6 పేజీలు : 12 పైసలు

పాకిస్తాన్‌కు సోవియట్ ఆయుధాలు గురించి కంగారు అనవసరం

ఎట్టి అవాంతరాన్నైనా మన దేశం ఎదుర్కొనగలదని ప్రధాని ఉద్ఘాటన

విదేశాంగ విధానం మూలస్తంభాలు

న్యూఢిల్లీ, జూలై 22 పి.టి.ఐ

భారత విదేశాంగ విధాన మూలస్తంభాలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు లోక్‌సభలో ఈవిధంగా వర్ణించారు.

1. స్నేహం ఉన్నచోట దృఢపరచుకోవడం
2. విభేదాలు ఉన్నట్లయితే సమీపించేమేలోపడం
3. అపోహలున్నట్లయితే తొలగించుకోవడ
4. జాతీయ ప్రయోజనాలను ఎట్టి పరిస్థితులోనూ అలక్ష్యం చేయకపోవడ..

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం

న్యూఢిల్లీ జూలై 22 (యు. ఎన్. ఐ)

పాకిస్తాన్‌కు ఆయుధాలు అమ్మాలన్న సోవియట్ నిర్ణయం మన దేశానికి ఆందోళన కలిగిస్తున్నప్పటికీ, దీనిని గురించి కంగారు పడిపోవలసిన అవసరమేమీ లేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో అన్నారు

శ్రీ డి. ఎన్. పటోడియా (స్వతంత్ర) మరొకరు సభ్యుల పూర్వపు తీర్మానాన్ని పురస్కరించుకొని ఒక ప్రకటన చేసిన అనంతరం సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రధాని పై విధంగా అన్నారు

మనం ఎట్టి అవాంతరాన్నైనా ఎదుర్కొనడానికి చాలినంత దృఢంగా ఉన్నామని ప్రధాని ఉద్ఘాటించారు. పాకిస్తాన్‌కు భారీయెత్తున మారణాయుధాలతో కూడిన ఆయుధసామగ్రిని పరఫరా చేయనున్నదని, తత్ఫలితంగా మన దేశ భద్రతకు ముప్పు వాటిల్లనున్నదని పూర్వపు తీర్మానంలో పేర్కొన్నారు

పార్లమెంటు ఉభయ సభలలోనూ పాకిస్తాన్‌కు సోవియట్ ఆయుధాలతో అమ్మకం గురించి ఆందోళనతో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనవి మూడు వారాలక్రితం ఈ విషయం తెలిసినప్పుడు, ఇదివరకే పశ్చిమ మిత్ర దేశాల నుండి, పై నుండి భారీయెత్తున ఆయుధాలు స్వీకరిస్తున్న పాకిస్తాన్‌కు ఇంకా ఎక్కువ ఆయుధాలను సమకూర్చడం వల్ల కలిగే పరిణామాన్ని గురించి భారత దేశం సోవియట్ యూనియన్‌కు వ్రాసినదని శ్రీమతి ఇందిరాగాంధీ తన ప్రకటనలో పేర్కొన్నారు

బలం పెరుగుదలతో కయ్యానికి కాలుదువ్వుతున్న పాకిస్తాన్‌ను మరింత ప్రోత్సహించినట్లవుతుందని ప్రధాని అన్నారు. ఇండియాకు వ్యతిరేకంగా తన ఆయుధాలను ఉపయోగించనివ్వనని అమెరికా మాట ఇచ్చినప్పటికీ పాకిస్తాన్ ఇదివరకే ముమ్మారు అమెరికన్ ఆయుధాలను ఉపయోగించి దాడి చేసినదని ఆమె అన్నారు. ఇటువంటి పరిస్థితిలో పాకిస్తాన్‌కు మరింత బలం చేకూరుతున్నదన్న దృక్పథం మనం ఆందోళనతో చూడకతప్పదు తప్పనిసరిగా కలిగే ఫలితం సమీప భవిష్యత్తులో ఉపఖండంలో ఉద్రిక్తత పెరుగుతుంది. దానితోపాటు దేశరక్షణకు సంబంధించి మన కార్యాచరణ బరువు పెరుగుతుంది. నిజానికి ఇటీవల పాకిస్తాన్ వాయుకూలు కొందరు చేస్తున్న ప్రకటనలు పరిణామాలను దృష్టిపెట్టుకున్నాయి అని ప్రధాని హర్షధ్వానాల మధ్య అన్నారు.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులు ఎటూ చెప్పి చెప్పడానికి వీలు లేకుండా ఉన్నవని, అగ్రరాజ్యాలైన సోవియట్ యూనియన్, అమెరికా దేశాలు పరస్పర ముఖాముఖి సంఘర్షణను నివారించడ కోసం తమ విధానాలకు మార్పులు చేర్పులు చేసుకొంటున్నవని, భావాలను తమ శ్రేయోస్సుకు అనుగుణంగా మలచుకొనే హక్కు ప్రతిదేశానికి ఉన్నదే సోవియట్ యూనియన్‌కు కూడా ఉన్నదని, ఈహక్కును ఇండియా కాదనడం లేదని, అలే ఇప్పటి నూతన పరిణామం ఉపఖండంలో శాంతి సుస్థిరతలకు దోహద చేయడం లేదన్న విషయమే మనకు ఆందోళన కలిగిస్తున్నదని ప్రధాని అన్నారు.

భారత సోవియట్ సేహాన్నికి భంగ కలిగి రే చర్యలేమీ గైకొనలేమని, భారతదేశ ప్రయోజనాలకు హాని కలిగించలేమని ఇటీవల సోవియట్ యూనియన్ మనకు హామీ ఇవ్వడాన్ని ప్రధాని ప్రత్యేకంగా పేర్కొన్నారు.

వినాయకుడి వీణ
2వ పేజీలో



ఈసామియా బజార్‌లోని మరాఠీ ప్రముఖ వక్తగ్రంథాలయంలో జాతీయోద్ధారుడు స్వామి రామానందతీర్థ విగ్రహాలకు గవర్నర్ శ్రీ ఖరూభాయి దేశాయ్ ఆదివారం నాడు పుష్పార్చన చేసినప్పటి దృశ్యం. మంత్రులు లక్ష్మణ్, అరిగె రామస్వామి కూడా చిత్రంలో ఉన్నారు.

అభిశంసన తీర్మానానికి లోక్‌సభలో ఓటమి

విదేశాంగవిధానం విఫలమైనదని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల విమర్శ

న్యూఢిల్లీ జూలై 22 (యు. ఎన్. ఐ, పి.టి.ఐ)

పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయాలని సోవియట్ యూనియన్ నిర్ణయం గైకొనడంవల్ల భారత విదేశాంగ విధానం విఫలమైనదని, అందువల్ల ప్రభుత్వాన్ని అభిశంసించడానికి స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పీలూ మోదీ ప్రతిపాదించిన వాయినా తీర్మానాన్ని నేడు లోక్‌సభ చాలా పెద్ద మెజారిటీతో తోసివేసింది

తీర్మానానికి అనుకూలంగా 61 వ్యతిరేకంగా 268 వోట్లు వచ్చాయి. ఒక సభ్యుడు వోటింగ్‌లో పాల్గొనలేదు

మితవాద అతివాద కమ్యూనిస్టు పార్టీలు, డి.ఎం.కె. పార్టీ సభ్యులు మినహా తక్కిన అన్ని ప్రతిపక్షాల సభ్యులు తీర్మానానికి అనుకూలంగా వోటు చేశారు మితవాద కమ్యూనిస్టు సభ్యులు వ్యతిరేకంగా వోటు చేశారు అతివాద కమ్యూనిస్టు సభ్యులు వోటింగ్ జరుగుతున్నప్పుడు సభలో లేరు

ఈ తీర్మానంపై సాంప్రదాయానికి భిన్నంగా వాలుగున్నర గంటలపాటు చర్చ జరిగింది. వాయిదా తీర్మానంపై రెండున్నర గంటలు చర్చ జరిపడం పాంప్రదాయం. చర్చలో ప్రధాని ఉపప్రధాని ఇద్దరూ పాల్గొని కలిగించుకొని పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయాలని రష్యా నిర్ణయం గైకొన్నప్పటికీ, ఎటువంటి సమారంభాలు ఎదురైనా పరిస్థితి తలెత్తినప్పటికీ సామర్థ్యాలు మన కున్నాయని వారు గట్టిగా చెప్పారు.

రష్యాకు మరం తీవ్రవిరసన తెలుపడానికి కారణం మరం మన దేశాన్ని రక్షించుకోలేమన్న భయం కాదు. పాకిస్తాన్‌కు మరింత ఆయుధబలం సమకూర్చడంవల్ల ఉపఖండంలో ఉద్రిక్తత పెరుగుతుంది. రక్షణ విషయంలో మన కార్యక్రమాలు కూడా పెరుగుతాయి గనుకనే అని శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పారు.

శ్రీ మొరార్జీ దేశాయి మరింత నిష్కర్షగా మాట్లాడారు. మరొక దేశానికి ఆయుధాలు అమ్మవద్దని రష్యాకు చెప్పే హక్కు మనకు లేదు. కాని, గత 20 సంవత్సరాలుగా పాకిస్తాన్ మనతో వ్యవహరిస్తున్న తీరుబట్టి ఈ విధంగా చెప్పే హక్కు మనకున్నది అని ఆయన చెప్పారు.

ఫరిక్కా కారిడార్ సమస్యపై గాని, మరో సమస్యపై గాని మనదేశం సోవియట్ యూనియన్ ఒత్తిడికి లొంగుతున్నదని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు చేసిన ఆరోపణకు ప్రధాని, ఉపప్రధాని ఇద్దరూ ఖండించారు "రష్యాకు మధ్య వైరుధ్యం తెచ్చుకుని కోరలేదు. అలా చేసానని అది చెప్పినా తిరస్కరిస్తాం" అని శ్రీ దేశాయి ప్రకటించారు.

విదేశాంగ విధానం మొండిగా గాక పట్టు-విడుపులతో కూడి ఉండాలని మన

(మిగతా 6వ పేజీలో)

నగరానికి నేడే రాష్ట్రపతి రాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 22

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ రేపు ఉదయం 10-25 గంటలకు బేగంపేట విమానాశ్రయంలో దిగుతారు. ఆయన ఇక్కడ రెండు రోజులుంటారు.

రాష్ట్రపతి జూలై 24 సాయంకాలం 4-30 గంటలకు సాలార్ జంగ్ మ్యూజియం నూతన భవనానికి ప్రారంభోత్సవం జరుపుతారు జూలై 25వ తేదీ ఉదయం 8-30 గంటలకు ఆయన ఢిల్లీకి బయలు దేరుతారు.

చార్మినార్ సంఘటన సందర్భంగా మరికొందరి అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 22

పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ శివకుమార్ లాల్, పోలీస్ కమిషనర్ శ్రీ కల్యాణరావు నేడు, చార్మినార్ వద్ద నిన్న రాళ్ళతో దాడి జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు.

చార్మినార్ పరిసరాలలో శాంతిభద్రతలకు భగ్నపరచవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు అనంతరం వారు ముఖ్యమంత్రిని కలుసుకొని పరిస్థితిని గూర్చి వివరించారు.

చార్మినార్ పోలీస్ కేంద్రం తెరుచబడినదని గా ఐజి పి.ని కోరారని శ్రీ సత్యనారాయణ చెప్పారు. పోలీస్ కేంద్రం అవసరమైన చర్యలుగైకొంటున్నామని పోలీస్ అధికారులు చెప్పినట్టుకూడా శ్రీ సత్యనారాయణ చెప్పారు.

కోసిగిన్‌కు ఇందిరా లేఖ

న్యూఢిల్లీ, జూలై 22 పి.టి.ఐ

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధాల సరఫరా గురించి భారత ప్రభుత్వం, ప్రజల ఆందోళన, విచారాన్ని తెలుపుతూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ సోవియట్ ప్రధాని కోసిగిన్‌కు నేడు మరొక లేఖవ్రాశారు.

శ్రీమతి ఇందిరాగాంధీ నేడు పార్లమెంటులో చేసిన ప్రకటనలో పేర్కొన్న విషయాలను పొందుపరచి వారం రోజుల క్రితం సోవియట్ ప్రధానికి లేఖ వ్రాసారు. ఆ లేఖకు కోసిగిన్ వద్ద నుండి సమాధానం వచ్చినట్టు తెలుపుతున్నారు

ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా చొక్కారావు, పి.వి.జి.

నూతన కార్యవర్గాన్ని నియమిస్తూ ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూలై 22

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం పేర్లను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ప్రకటించారు గత ఏప్రిల్ నెలలో సమావేశమైన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కాంగ్రెస్ వర్గ పక్షాల నియమాలనికి ముఖ్యమంత్రికి అధికారం ఇచ్చిన విషయం పాఠకులకు విదితమే.

కొత్త కార్యవర్గంలో ఇద్దరు ఉపాధ్యక్షులు, నలుగురు ప్రధాన కార్యదర్శులు 8 మంది అర్గనైజింగ్ కార్యదర్శులు 26 మంది కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ పి.వి.జి. రాజు, శ్రీ కె. చొక్కారావు, కోశాధికారిగా శ్రీ మర్రి సుదర్శనం, ప్రధాన కార్యదర్శులుగా శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు, జానారెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, కె. అనార్దనరెడ్డి, వి. జాలిరెడ్డి నియమితులైనారు.

శ్రీయుతులు జి. కొండయ్య, వి. ఎల్. సుందరరావు నంబూరి శ్రీనివాసరావు, చేదిరెడ్డి, జాలిరెడ్డి, కె. భీమారావు, యస్. అయ్యపాల్ రెడ్డి, శ్యామలాదేవి, పరకాల శేషావతారం-అర్గనైజింగ్ కార్యదర్శులు.

శ్రీయుతులు కాటం శ్రీ రామమూర్తి, ఉడవల్లి సత్యనారాయణమూర్తి, అల్లూరి జాపినీడు, కె. విజయ నరసింహరాజు, మండలి కృష్ణారావు, బి. వి. రమణారెడ్డి, టి. ఎస్. అనసూయాదేవి, పి.వి. చౌదరి, పిడతల రంగారెడ్డి, టి. జి. ఎల్. తిమ్మయ్యశెట్టి, మాగంటి అంజనీడు, పి.సి. కేశవరావు, ఎ. చిదంబరరెడ్డి, డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య, తిప్పనపల్లి రెడ్డి, ఎన్. లక్ష్మీగౌడ్, పి. నరసింగరావు, ఇ. నారాయణరెడ్డి, ఎం. ఎ. రషీద్, సుమిత్రాదేవి, రామదేవ్ వాయక్, రాజనరసింహ ఎల్. నారాయణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని మంత్రులు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కేంద్రమంత్రులు కార్యవర్గ సభ్యులు.

వేతనాలను హెచ్చించరాదన్న నిర్ణయంపై పునః పరిశీలనకు ప్రభుత్వం వ్యతిరేకంకాదు

న్యూఢిల్లీ జూలై 22 పి.టి.ఐ

పొదుపుచర్యల్ప్రభావం కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలను మరోసారి తగ్గించడం తప్పనిసరి అవుతుందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా పి. బసిరెడ్డి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 22

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహనరెడ్డి జపాన్ లో ఉండటంవల్ల న్యాయమూర్తి శ్రీ పి. బసిరెడ్డి ప్రధాన న్యాయమూర్తి కార్యదర్శులను నేడు ప్రకటించారు.

శ్రీమతి పట్టులక్ష్మి రెడ్డి వర్ధంతి

మదనపల్లి జూలై 22 పి.టి.ఐ

ముఖ్యమంత్రి పుచ్చలపల్లి సుందరయ్య సతీమణి శ్రీమతి పట్టులక్ష్మి రెడ్డి వర్ధంతి ఆగస్టు 82 తేదీ నాగా. - మెమోరియల్ హాల్ లో ఘనంగా జరుపుతారు.

ప్రస్తుత తరుణంలో ఎన్.జి.వోల సమ్మె అనుచితమని : హోమ్‌మంత్రి చవాన్ విమర్శ

న్యూఢిల్లీ, జూలై 22 (యు.ఎన్.ఐ)

సమ్మెచేస్తున్న బీహార్ ప్రభుత్వోద్యోగులు "చట్టవిరుద్ధ కార్యకలాపాలను" కొనసాగించినంతకాలం వారిపట్ల తన కెటి సానుభూతి ఉండబోదని కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ వై.బి.చవాన్ నేడు ప్రకటించారు

ఉద్యోగులు సమయం కాని సమయంలో సమ్మెచేస్తున్నారని, ఏవర్గం కూడా వారిని సమర్థించగా బలపడడం లేదని శ్రీ చవాన్ చెప్పారు.

బీహార్ లో రాష్ట్రపతి పాలన విధింపుపై రాజ్యసభలో అధికార తీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ హోమ్ మంత్రి పై విధంగా అన్నారు

పరిణామాలను గుర్తించాలని సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, బీహార్ లేదా పశ్చిమ బెంగాల్ లేదా మరొక రాష్ట్రమైనప్పటికీ, పాలిక ద్వంద్వధోరణి సమస్యమూల ప్రేళ్ళను కనుగొనడం అవసరమని చెప్పారు.

రాజ్యాంగ అధికరణ ఎన్నికల తర్వాత ఒకటిన్నర సంవత్సరంలోనే రాష్ట్రపతి పాలన అమలు అనేక సందర్భాలలో అవసరమైనది ఇది సంవిధానకర్తలు దీనికి ప్రధాన కారణం కాని పక్షాల పార్టీ ఫిరాయింపులని స్పష్టమైనది. పార్టీ ఫిరాయింపుల సమస్య పరిశీలనకు ఏర్పాటు చేసిన కమిటీ ఏకాభిప్రాయాన్ని పాటించి తగిన సిఫార్సులు చేస్తుందని తాను ఆశిస్తున్నట్టు శ్రీ చవాన్ చెప్పారు.

అనుచితమైన విమర్శ

గత ఇరవై సంవత్సరాలలో జరిగిన అన్ని రాష్ట్రాలలోనూ పాలకులు కాంగ్రెస్ మంత్రి నిందించడం అనుచితమనీ, చక్కని పరిస్థితికి కారణాలలో ఒకటి కులతత్వమని శ్రీ గంగా శరణ్ సిన్హాకు హోమ్ మంత్రి చెప్పారు.

బీహార్ లో ప్రస్తుత ప్రభుత్వం చాలా కొద్ది కాలం మాత్రమే పాలనాధికారం నిర్వహిస్తుందనీ, అటి ప్రభుత్వం మూడు ప్రధాన సమస్యలను ఎదుర్కొంటున్నదని అన్నారు. ఆ సమస్యలు ఏవనగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం ప్రభుత్వ సిబ్బందిలో స్థైర్యాన్ని తిరిగి నెలకొల్పడం రాష్ట్ర ప్రజానీకం ఆలోచనలు, ఫిర్యాదులు చేయడానికి అవకాశం లేనటి వక్కని పరిపాలన నిర్వహించడమని వివరించారు

అభివృద్ధి కార్యక్రమాలపట్ల తగిన శ్రద్ధవహించవలసి ఉన్నదని, కాని పరిపాలనా యంత్రాంగం అధోస్థాయిలో ఉన్నందున పోకడలు కల్పించడం అవసరమనీ. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రస్తుత ప్రభుత్వం కాయకలకులా కృషి జరుపుతుందని హోమ్ మంత్రి చెప్పారు.

రాష్ట్రాలలో అధ్యక్షుతరహా ప్రభుత్వాలకై సూచన

రాష్ట్రాలలో అధ్యక్షుతరహా ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలని అనుకుముందు చర్చ సందర్భంలో మాజీ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా చేసిన సూచనను శ్రీ చవాన్ తోసిపుచ్చారు.

రాష్ట్రాలలో కానివ్వండి, కేంద్రంలో కానివ్వండి అధ్యక్షుతరహా ప్రభుత్వానికి తాను సుముఖుడుకాదని హోమ్‌మంత్రి ప్రకటించారు.

అధ్యక్షు తరహా ప్రభుత్వాన్ని కేంద్రానికి కూడా ఎదుకు విపరీతం చేయరాదని శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు. కొన్ని రాష్ట్రాలలో రాజ్యాంగ వ్యవస్థ విచ్ఛిన్నమైనందున, రాజ్యాంగంలోని 356వ అర్టికల్ క్రింద రాష్ట్రపతి పాలన విధించ వలసి వచ్చినదని, ఇలా చేయవలసిన అగత్యం ఏర్పడడం దురదృష్టకరమైన విషయమని శ్రీ చవాన్ అన్నారు. బీహార్ లో సాధ్యమైన తత్వరగా ప్రజాప్రభుత్వ నిర్వహణ జరిగేట్టు తాను శక్తి వహిస్తానన్నానని, మధ్యావధి ఎన్నికలను త్వరలో జరిపించడానికి సన్నాహాలు చేయవలసిందిగా ఎన్నికల ప్రధానాధికారికి లేఖ వ్రాసామని హోమ్ మంత్రి చెప్పారు

బీహార్ లో రాష్ట్రపతి పాలన విధించడానికి కారణాలు తెలిపుతూ ఆదివారం నాడు జరిగిన సమావేశంలో ఆమోదించారు.

ముగ్గురు పార్లమెంట్ సభ్యుల మృతిపట్ల లోక్‌సభ సంతాపం

న్యూఢిల్లీ జూలై 22 (యు ఎన్. ఐ)

లోక్‌సభ మాజీసభ్యుడు హర్విందర్ మధుర్, ప్రస్తుత లోక్‌సభ సభ్యులు శ్రీయుతులు మాలిమరియప్ప పి. వేణుమని మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ లోక్‌సభ నేడు ఒక నిమిషం నోరు మౌనాన్ని పాటించినది లోక్‌సభ స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీయుతులు ఎస్. జి. రంగా (స్వ) ఎ.బి. వాజ్‌పేయి (జన) కె. మజోహారన్ (డి. యం. కె.) హిరేన్ ముఖర్జీ (సి.పి.ఐ.) ఆర్. యస్. యాదవ్ యస్. యస్. పి. పి. రామమూర్తి (సి పి ఐ మార్క్సిస్టు) యస్. యన్, ద్వివేది (పి యస్. పి.) వ్రాశారు

శ్రీ మధుగ్గురు సభ్యులు పార్లమెంటరీ రాజకీయాలలో చేసిన కృషిని వేనోళ్ళ ప్రస్తావించి వారికి జోహార్లు అర్పించారు.

రష్యా ఖరీదులో మార్పు మనకు ప్రతికూలంకాదని ప్రధాని ఇందిర వివరణ

న్యూఢిల్లీ, జూలై 27 (పి టి ఐ)

భారతదేశం పట్ల రష్యా వైఖరిలో మార్పు వచ్చినదనీ, ఇతర దేశాలన్నిటితో కూడా స్నేహంగా ఉండాలన్నదే ఆ మార్పు అని ప్రధాని నేడు లోక్‌సభలో అన్నారు.

శ్రీ డి.ఎం. పటోడియా (స్వ) ప్రధాని తీర్మానంపై ప్రకటన చేసిన తర్వాత జనసంఘం, పి. ఎస్. పి; ఎస్ ఎస్. పి. స్వతంత్ర సభ్యులు వేసిన ప్రశ్నల పరంపరకు సమాధానమిస్తూ ప్రధాని ఇతర దేశాలతో తమ స్నేహం కోసం ఇండియా స్నేహాన్ని వదులుకోలేమని వారు స్పష్టం చేసినట్టు, అదుచేత ఈ సమస్యను తాము నిస్పృహ పరిధిలో పరిశీలిస్తున్నట్టు ప్రధాని చెప్పారు.

రష్యాపట్ల మనం ఎప్పుడూ లోగుబాటు విధానాన్నే అనుసరిస్తున్నామని, వాణిజ్యం విషయంలో కూడా మనం కదుర్చుకున్న ఒప్పందాలన్నీ వారికే లాభకరంగా ఉన్నాయని శ్రీ పటోడియా అన్నారు.

ప్రధాని ఆ వాదాన్ని ఖండించారు. అసలు విధానం కాలపరీక్షలో నెగ్గినదని ఆమె అన్నారు.

పొగాకు ఎం ఎల్ సోరి తెలోస్లావేకియా ఆంక్షలకు వ్యవహారాలలో తాము తీసుకోదగిన రష్యాను హెచ్చరించాలని సూచించినప్పుడు మితవాద కమ్యూనిస్టు పక్ష ఉపనాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా ఆయనతో ఘర్షణ పడ్డారు.

శ్రీమతి కారిక్వరిసినా రాష్ట్రపతి రష్యాపర్యటన అనంతర జారీ చేసిన సంయుక్త ప్రకటనలో భారత పాకిస్తాన్‌లను సమానంగా ప్రస్తావించడం

(మిగతా 6వ పేజీలో)

రష్యా ప్రచారసాహిత్యదహనం

బొంబాయి జూలై 22 (యు.ఎన్.ఐ)

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధసరఫరా పట్ల చోస్తావేకియా అంతర్గత వ్యవహారాలలో రష్యా జోక్యంపట్ల నిరసనగా వేడెక్కిన ఫ్లోరాఫౌంటెన్ ప్రాంతంలో శివసేన అధికార కార్యకర్తలు రష్యన్ ప్రచారపత్రాలు, కాయకలు మధుమేహాలు సోవియట్ ప్రచార పాంపహాత్యాన్ని తగులబెట్టారు.

తయేడు నాగార్జునసాగరానికు 14 కోట్ల కేంద్ర రుణం

న్యూఢిల్లీ జూలై 22 (యు ఎన్. ఐ)

ఈయేడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి 14 కోట్ల రూపాయల రుణం మంజూరు చేయడానికి కేంద్ర అనుకూలత తెలిపింది. విద్యుచ్ఛక్తి నీటిపారుదలశాఖల కేంద్ర మంత్రి శ్రీ సిద్ధేశ్వర్ ప్రసాద్ నేడు లోక్‌సభలో చెప్పారు.

డామ్, కుడి ఎడమ కాల్వల నిర్మాణానికి 6 కోటి 25 లక్షలు ఇదివరకే విడుదల చేశారని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ 16 కోట్ల ఇవ్వాలని కోరినట్టు ఆయన వెల్లడించారు.

పంచాంగం

మంగళవారం, జూలై 23

శ్రీమన్మహా భాద్రమాస కీలకనామ సంవత్సర ఆషాఢ కృష్ణ త్రయోదశి మధ్యాహ్నం 3-00 నిల వరకు తదుపరి చతుర్థశి అర్ధరాత్రి (తెల్లవారి జామున) గం. 4-24 నిల వరకు. తిర్యాతి పునర్వసు వర్జ్య ఉదయం గం. 11-22 నిల నుండి మధ్యాహ్నం గం. 1-17 నిల వరకు

ఉదయ మధ్యాహ్న సమయములు ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వీకృతులకూ, క్రీడారంగ సంబంధ విషయములకూ గృహవాస్తవ్యయందు మార్పులకూ, వ్యాపార సంబంధ విషయములకూ శుభము

సాయంకాలము సంతోష ప్రయత్నములకూ శుభము కాదు. బహిరంగ సభలు, ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములు స్వీకృతులకు, వ్యాపారపు ఒప్పందములు, గృహములు భూములు కొనుగోలు నియోగ శుభ ఫలితముల నియమాలు

వ్యాపార రంగం :- వెండి బంగారములు, వస్త్రములు, పేర్లు యధాతథముగా నుండును మానెలు, మానెగింజలు, ప్రతి, బనవారా, ధరి తగ్గును

ఆంధ్రభూమి

మంగళవారం, 23 జూలై 68

దేశభక్తి కార్యక్రమం ఎలా ఉండాలి?

లోక్‌సభ మాజీ స్పీకరు శ్రీమాన్ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ ఇటీవల తిరుపతిలో ప్రసంగిస్తూ, పండిత నెహ్రూ విధానాలు శిలాదురాలు కావనీ కాలానుగుణంగా పాలకవర్గం కొత్త సమస్యలను కొత్త రీతులలో ఎదుర్కోవాలనీ, అన్నారు అంతేగాక, తన వాదనకు బలంచేకూర్చే ఉపమానాన్ని అందించారు "నాన్న తవ్వించినమామిడి కాబట్టి అందులోనిది ఉప్పునీరు అనప్పటికీ కొడుకు తాగుతాడా? తాగవలసిందేనా?" అన్నారు.

మనస్సుకు హత్తుకునే ఉపమానమది (కాకపోతే రూపాలంకారం).

ఆర్షవ సంప్రదాయాలక్రితం మహాకవి, రచయితా, నాటకకర్తా పరమేష్ఠి— అయిన శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు యిటువంటి భావాన్నే ఒకానొక నాటకంలో పొదిగారు.

"అరసి పాలిచ్చి పెంచిన అమ్మయైన
ఎవము పెట్టిన కడుచునే ప్రియనుతుండు"

శ్రీమాన్ అనంతశయనం అయ్యంగార్ యింతవరకూ అంతటి ముక్తకంఠంతో ప్రసంగించిన ఉదంతం మాకు తెలిసినంతవరకూ ఉన్నట్లు తెలియరాలేదు. బహుశా ఉండవచ్చును ఉండకపోవచ్చును.

పదవినుండి వైదొలగిన అగ్రనాయకులు తిరిగి పదవి (పదైనాసరే) లభిస్తుందనే ఆశాకిరణం లేనప్పుడు హృదయాంతరాళాలను నిర్భయంగా ప్రకటించడానకు వెనుదీయరు.

స్వాతంత్ర్యం లభించినప్పటినుండి (దేశానకు) అవిచ్ఛిన్నంగా ఏదో ఒక అత్యున్నతపదవిని అలంకరించిన శ్రీ ప్రకాశ్‌గారు తిరుగులేని ఉదాహరణ 1947 నుండి సుమారు 1960 వరకూ ఆయన అత్యున్నతపీఠాలను అలంకరించారు ముదిమి పైకొన్న తరువాత ఆయనకు విశ్రాంతి లభించింది.

విశ్రాంతికాలంనుండి వెనుదిరిగి చూసి గత చరిత్రను సంఘటనలను సర్వత్రా దిగజారిపోతున్న కనీసపు నైతిక ప్రమాణాలను అప్పుడు శ్రీ ప్రకాశ్ దృష్టికి వచ్చాయి.

సున్నితమైన ఆయన హృదయం ఖేదపడింది బహుళంగా ఉదాహరణలిస్తూ, పరంపరంపరగా ఆయన పత్రికలలో వ్యాసాలు వ్రాశారు.

అధికారం అనేది మోహినివంటిది అధికారం ఉన్నన్నాళ్లు ప్రశాంతమైన నిష్పాక్షికమైన పరిశీలనకు వ్యవధి ఎక్కడిది? మోహిని వెరొకచోటకు తరలి వెళ్లినతర్వాత. దేశ పరిణితులు పాలకవర్గం చేస్తున్న తప్పటడుగులు ప్రస్ఫుటంగా కన్పిస్తాయి.

ప్రారంభ లోపే అవి కన్పిస్తే ఎంత బాగుండును! జరా కృశమైన నిమ్నటగాని సత్యావిష్కరణ సాధ్యం కాదేమో!

ఇది ప్రాస్తావికం. ఏనా అది ముఖ్యమైనది

ఇప్పుడు మొత్తం దేశాన్ని కలవరపరుస్తున్నది పాకిస్తాన్‌కు రష్యన్ ఆయుధాల సరఫరా

మూడు పాయలుగా చీలిపోయిన కమ్యూనిస్టుపార్టీని మినహాయిస్తే కాంగ్రెసుతోసహా అన్నిపార్టీలూ ఉద్వేగాన్ని ప్రదర్శిస్తున్నవి.

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదికనుక, ఉద్వేగ ప్రదర్శనకు ఎక్కువ అవకాశం లేదు తక్కిన పార్టీలు (కమ్యూనిస్టులను మినహాయించి) తమ శక్తికొలదీ ఆక్షేపణ తెలపవచ్చును

బోలెడు రష్యా వైదేశిక విధానంలో మార్పు వచ్చినట్లు తెలుస్తూనే ఉన్నది. అతే రష్యా వైదేశికవిధానాన్ని రూపొందించేది మనంకాదు ఒక కొత్త సమస్య ఎదురైనది నిర్భయంగా ఎదుర్కొనే మార్గమేమిటి?

బాధ్యతాయుతమైన రాజకీయపార్టీలు— ఆవేశరహితంగా ఆలోచించవలసిన సమస్య అది కేంద్రప్రభుత్వపు విధానాలు, ఖండనాలు, నేటవరకూ అపసవ్యమార్గంలో నడిచాయని నిరూపణ కావచ్చును. అతే, సవ్యమార్గానకు మళ్లించడం ఎలాగ?

ఇలాంటి సమస్యలు నడిబజారులో పరిష్కారంకావు. మొన్న 21వ తేదీన ఢిల్లీలో జనసంఘం అధ్వర్యాన్ని దరిదాపు మూడు వేలమంది గుమిగూడి ఉద్విగ్నులై, సోవియట్ దౌత్యకార్యాలయాని ముట్టడించుటకు మార్గమధ్యంలో పోలీసులు అటకాయించి బాష్పవాయువు "షెల్సు"ను వేల్చారనీ 50 మంది అదుపులోనికి తీసుకున్నారనీ వార్త.

బొంబాయిలో శివసేన అధినేత బాల్‌ఠాకరే. స్వతంత్ర పార్టీ నేత మధుమేహతా సంయుక్త నేతృత్వాన సోవియట్ విచారపుస్తకాలను, కరపత్రాలనూ, "భోగీమంట" వేస్తారని సుర్రోవార్త. ఇటువంటివి "స్టంటులు" కావా? తమ సమస్య వాళ్లకు తాత్కాలిక ప్రచారాన్ని తెచ్చే చిట్కాలు కావా?

సమస్య తీవ్రమైనది సరిదేదంలేదు ప్రధాని ఇందిరాగాంధీ, లండనకన్న ఎక్కువ అవగాహనతో, దూరదృష్టితో, ప్రసంగిస్తున్నారు ఇది పార్టీ సమస్య కాదు. మొత్తం దేశానికి సంబంధించిన సమస్య

శుష్కమైన ఆర్భాటాలకన్న అన్ని పార్టీలూ కలిసి దేశాన్ని అజేయంగాచేసే మార్గాలను అన్వేషించి ఆచరణలో పెట్టడం నిజమైన దేశభక్తి అవుతుంది. కాంగ్రెస్‌పార్టీ పెత్తందారులు కనీసరానినాడు బాధ్యతాస్వార్థరహితంలో బైటపడుతుంది అప్పుడు ప్రజలే ఏవగించుకుంటారు

కావలసినది నిర్మాణాత్మకదృక్పథం. సమ్మెలు మొదలైన వాటికి కొంతకాలం స్వస్తిచెప్పి, దేశంలోని వనరులను సంపూర్ణంగా వినియోగించుకోవాలి. అదే సమయాన, ప్రాన్సు, ఇటలీ జపాన్ వంటి దేశాలనుండి విరివిగా ఆయుధాలను కొనుగోలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి అదే సమయాన ప్రజానీకాన్ని దేశభక్తులుగా మలచాలి. అవీ కర్తవ్యాలు

అంతేగాని నడివీధి పదర్శనలు మనకున్న జగత్తులను పృథాచేయడమేగాక, ఉత్పత్తిని తీడింపచేస్తాయి. దుఃస్థితి అంటే ఏమిటి?

జనవాక్యం

పత్రికలు-ప్రగుత్వవైఖరి

అయ్యా

ఇటీవల పెక్కు రాష్ట్రములలో కులమతి పైవమ్యాయులతలఎ శ్రేడం ఎత్తైనా శోచనీయం. వీటికి రాజకీయ వాదులే చాలవరకు బాధ్యులు. ప్రభుత్వంవాటిని సమయానికి అణచివేయలేక పోయింది. పార్టీ మాతాశాత్వాలతో అధికారస్థులతో సతమత మౌతున్న మన పాయకులు ప్రజాన క్షేమానికి రక్షణ కల్పించడంలో విఫలులౌతున్నారు.

భిన్న మతాలున్న భారతావనిలో మత విద్వేషాలను రెచ్చగొట్టి, ప్రోత్సహించి దేవారిని అణచివేయడంలో అవలీలగానైనా పరదేశానికి ఆస్కారం అన్నవాడు మన సామరస్యానికి, ప్రజా సంక్షేమానికి శాంతికి భంగం వాటిల్లే విధంగా వ్యవహరించి పరతంత్రపు చట్టరీత్యా చర్యలు గైకొనడానికి ప్రస్తుతము ఉన్న శాసనాలను సక్రమముగా అమలులోనికి తెచ్చేటాలు ప్రస్తుతం అమలులోయున్న చట్టాలనే ఉపయోగించుకొనలేక పోయిన మన ప్రభుత్వం ఎన్ని నూతన చట్టాలను రూపొందిస్తే ఏమిలాభం?

పత్రికల సాధారణ ప్రవర్తనపై పత్రికలను విరించడానికి అవకాశమిచ్చే స్వాతంత్ర్యాలకాశాలను నిలుపు విధాన సభలోనూ, విధాన పరిషత్తులోనూ ప్రతిపాదించి, ప్రతిపక్షాల ఆదేశనలకై సెలక్ కమిటీకివిపేదించారు. శాసనాలు ప్రజలకుఉపయోగకరంగాలుండాలి అదికారి పక్షానికి చెందిన పలువురు నాయకులు, ప్రతిపక్ష నాయకులు ప్రజలు ఎంతగొ తుదించుకొన్నా ప్రభుత్వం ఏమి చేయలేని మార్చుకొన్న మూడవలేని కనిపించడం లేదు? పత్రికల సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని హరించడానికి ప్రభుత్వం తమ నియంత్రణ దోరణినే చెల్లుచేసుకొంటుందని భావించవలసి వస్తున్నది

మహారాష్ట్రలో జరిగిన సంఘటనలకంటే యితర రాష్ట్రములలో అదికంగా అల్లర్లుజరిగాయి. అయితే ఆయా రాష్ట్రప్రభుత్వాలు అవసరాలకు తగిన ప్రత్యేక చర్యలు మనరాష్ట్ర ప్రభుత్వానికి ఏ విధంగా అవసరమైనదో అంతకు మించి ప్రజలు ప్రతికలు, ప్రజాప్రతినిధులు ఉపేక్షించి పత్రికా స్వాతంత్ర్యంతో పాటు ప్రజాస్వామ్యానికే ముప్పుతాటిల్లికి తప్పదు

మన్నె సత్యనారాయణ
హైదరాబాదు

* * *

మాచిరెడ్డిపల్లెలో విద్యుద్దీపాలు

అయ్యా!

మాచిరెడ్డిపల్లె గ్రామ పంచాయితీలోని కొన్ని విద్యుత్ స్తంభాలకు దీపాలు కొనుగోలు చేయకపోవడం అమర్చాలేదు. కొన్నిటికి అమర్చాలేదు పరిగా కొన్నిచోట్ల కేవలం చిన్నటి మరకొన్ని చోట్ల మాత్రమే వెలుగు ఉన్నది. ఇలాకుండా గ్రామం అంతటికి ఉపయోగపడే విధంగా విధి దీపాలను కొనుగోలు చేయించాలని ప్రార్థన.

బి. పర్వతరెడ్డి
మాచిరెడ్డిపల్లె

* * *

మన విదేశ విధానం మారాలి

అయ్యా

ఏ దేశాన్నయినా మనము మన పన్ని హిత దేశంగా పరిగణిస్తున్నామో ఆ దేశ రష్యా పాకిస్తానకు ఆయుధాల సరఫరా చేయదలచిందనే మా విదేశీయ విధానం ఎంత కపటమైనదో నేటి తెల్లమవుతున్నది

పాకిస్తాన్ దృష్టిలో భారత దేశం ఒక్కటే మన శత్రువు అది రష్యాకు తెలుసు అయినా రష్యా పాకిస్తానకు ఆయుధాల సరఫరా చేయనుంది. కేవలం పట్ల రష్యాకు నిజమైన మిత్రులవ ఉన్నది లేదని తెలుస్తున్నది పాకిస్తానకు చైనా, అమెరికాల మద్దతు మన పై పు తిప్పుకోవాలని వీరిని ఎక్కు ఇది భారత దేశ నీతి నియంత్రణలేని పనిలో లేదు ఆయుధాల సరఫరా వలన సంఖ్యా పై చెందిన పాకిస్తాన్‌ను ఓటు భారతను కూడా మన గుప్పిట ఉంచుకొనేదు. అని సోవియట్ వాయకులు స్పష్టపరచవలసి వస్తుంది.

అగ్రరాజ్యాలన్నీ మన దేశాన్ని, పాకిస్తాన్‌ను స్థాయిలోకి దిగజార్చుతున్నాయి. పాకిస్తాన్, భారత దేశం ఒకటేనా? అంటే మన మిత్రత్వం గా మనం భావిస్తున్న రష్యా కూడ పాకిస్తాన్‌తో మాట్లాడుతున్నదంటే మన విదేశీయ విధానంలో వున్న లోపాలేనా? మన విదేశీయ విధానం బలంగా, ధృఢంగా వుంటే పాకిస్తాన్‌కు ఆయుధాలను సరఫరా చేయాలనే

పాకిస్తాన్ సోవియట్ యూనియన్‌కు కలిగేదా?

పొత్తుకుదరని మూడు దేశాలు (వైదా అమెరికా, రష్యా) కుండి పాకిస్తాన్ అర్థిక, ఆయుధసహాయాలనుపొందగల్గుతున్నదంటే, పాకిస్తాన్ అవలంబిస్తున్న విదేశీయ విధానం పలిస్తున్నదనే అనుకోవాలి. ఈ మూడు దేశాలలో ఏ ఒక్క దానితో కూడా మనకు అర్థిక మిత్రత్వం లేదంటే మన విదేశీయ విధానం ఎంత ఘోరమైన స్థితిలో ఉన్నదో ఊహించవచ్చు. మీరు అణుబాంబు నిర్మించకూడదని అగ్రరాజ్యాలు వత్తిడిచేస్తే తలవొగ్గాము. మనమువారితో పాకిస్తాన్‌కు ఆయుధాలసరఫరాచేయకూడదని చెబితే వింటున్నారా? ఏమైన ఈ లోపం మనం అవలంబిస్తున్న విధానములో ఉన్నది. రష్యాని తీవ్రంగా చూసినవారువైదా మన విధానంమారితీరాలి.

యస్. గోపాలకృష్ణ
నిడిందార్లాడు

* * *

వ్యవసాయాభివృద్ధి పథకాలు

అయ్యా.

నేడు మనమవలంబించు వ్యవసాయ అభివృద్ధి విధానం దేశానికి మేలైనది. అయితే ఆ విధానం పరిణామ దృష్ట్యా సానుకూల పరిస్థితులు లేనందువల్ల యీ విధానం కొంత దెబ్బతినకపోదు.

యీ సంవత్సరము వర్షాలు సకాలములో కురవనందున పంటలు యెండిపోకకి దెబ్బతిన్నాయి. యిప్పుడున్న యెండలు మరికొన్ని రోజులుంటే ప్రజానీకానికి తిరిని ఆహార కొరత యేర్పడే సమస్య పాలకు గురియై ఆహారపదార్థాలలో పందేహం లేదు.

మేలిరకపు విత్తనాలు వేయాలని పైబిడి పంటలు పండించాలనే మన దృఢ నిశ్చయాలకు యీ వాతావరణము సహాయంగా లేదు. వర్షాలాలు అయినను ఒక్క నీటి చుక్క చెర్వులు కుంటలలోకి రాలేదు. తిరిగి నోడు యీ కాలూకాలో పశువులకు మేతకు యెలేని కరువు ఏర్పడ్డది. మూడు రూపాయల అమ్మకున్నారు. అ నీటి [illegible] ఉన్నాయి. చిన్న చిన్న [illegible] ప్రభుత్వం తెల్లట్టే యేర్పడ్డాయి. ఇక్కడ ప్రజలకు తగిన సహాయం చేసిన ఎలా రైతాంగం

చిన్న గ్రామాలకు విద్యుత్ సౌకర్యం లేదు "దీపం కి దినిజ" యేయగదున్నా సామతమాదిరి కరిగిపోతుంది. [illegible] పెట్టి పెరుగుతున్న విద్యుచ్ఛక్తి మా స్థానం వరికి యింకా చోట్లకు [illegible] పోయి అహోర కొరత దిర్చుతున్నా కాని తమ జిల్లాలో అన్ని గ్రామాలకు యాభైశాతం లేదు పోయాం [illegible] ఇచ్చిన గ్రామాలకు విద్యుత్ సరఫరా చేస్తున్నారు. అయినప్పటికి ఆ ప్రదేశంలో వాయాభైశాతం డబ్బు కట్టిన గ్రామాలకు తక్షిస్తున్న గ్రామాలకు త్వరగా విద్యుత్ సరఫరా చేసే చేటా వాతావరణ మార్పులవల్ల [illegible] గ్రామం అంతటికి ఉపయోగపడే పద్ధతిగా విధి దీపాలనాకర్యం కల్పించాలని ప్రార్థన.

బి. పర్వతరెడ్డి
మాచిరెడ్డిపల్లె

* * *

మన విదేశ విధానం మారాలి

అయ్యా

ఏ దేశాన్నయినా మనము మన పన్ని హిత దేశంగా పరిగణిస్తున్నామో ఆ దేశ రష్యా పాకిస్తానకు ఆయుధాల సరఫరా చేయదలచిందనే మా విదేశీయ విధానం ఎంత కపటమైనదో నేటి తెల్లమవుతున్నది

పాకిస్తాన్ దృష్టిలో భారత దేశం ఒక్కటే మన శత్రువు అది రష్యాకు తెలుసు అయినా రష్యా పాకిస్తానకు ఆయుధాల సరఫరా చేయనుంది. కేవలం పట్ల రష్యాకు నిజమైన మిత్రులవ ఉన్నది లేదని తెలుస్తున్నది పాకిస్తానకు చైనా, అమెరికాల మద్దతు మన పై పు తిప్పుకోవాలని వీరిని ఎక్కు ఇది భారత దేశ నీతి నియంత్రణలేని పనిలో లేదు ఆయుధాల సరఫరా వలన సంఖ్యా పై చెందిన పాకిస్తాన్‌ను ఓటు భారతను కూడా మన గుప్పిట ఉంచుకొనేదు. అని సోవియట్ వాయకులు స్పష్టపరచవలసి వస్తుంది.

అగ్రరాజ్యాలన్నీ మన దేశాన్ని, పాకిస్తాన్‌ను స్థాయిలోకి దిగజార్చుతున్నాయి. పాకిస్తాన్, భారత దేశం ఒకటేనా? అంటే మన మిత్రత్వం గా మనం భావిస్తున్న రష్యా కూడ పాకిస్తానతో మాట్లాడుతున్నదంటే మన విదేశీయ విధానంలో వున్న లోపాలేనా? మన విదేశీయ విధానం బలంగా, ధృఢంగా వుంటే పాకిస్తాన్‌కు ఆయుధాలను సరఫరా చేయాలనే

పాకిస్తాన్ సోవియట్ యూనియన్‌కు కలిగేదా?

పొత్తుకుదరని మూడు దేశాలు (వైదా అమెరికా, రష్యా) కుండి పాకిస్తాన్ అర్థిక, ఆయుధసహాయాలనుపొందగల్గుతున్నదంటే, పాకిస్తాన్ అవలంబిస్తున్న విదేశీయ విధానం పలిస్తున్నదనే అనుకోవాలి. ఈ మూడు దేశాలలో ఏ ఒక్క దానితో కూడా మనకు అర్థిక మిత్రత్వం లేదంటే మన విదేశీయ విధానం ఎంత ఘోరమైన స్థితిలో ఉన్నదో ఊహించవచ్చు. మీరు అణుబాంబు నిర్మించకూడదని అగ్రరాజ్యాలు వత్తిడిచేస్తే తలవొగ్గాము. మనమువారితో పాకిస్తాన్‌కు ఆయుధాలసరఫరాచేయకూడదని చెబితే వింటున్నారా? ఏమైన ఈ లోపం మనం అవలంబిస్తున్న విధానములో ఉన్నది. రష్యాని తీవ్రంగా చూసినవారువైదా మన విధానంమారితీరాలి.

యస్. గోపాలకృష్ణ
నిడిందార్లాడు

* * *

మాజీ సంస్థానాధీశుల సభలో పాల్గొనడానికి ఢిల్లీ రాలేదు

జైపూర్ మహారాజా స్పష్టీకరణ

జైపూర్, జూలై 22 (పి.టి.ఐ) స్వేయిస్‌లోని భారత రాయబారి, జైపూర్ మహారాజా మాన్‌సింగ్ నిన్న ఒక పత్రికా ప్రకటనలోనూ తాము మ్యూనిక్లో అధికార పర్యటనపై వచ్చానని, తరచూ సమస్యకు తన పర్యటనకు ఎట్టి సంబంధ లేదని స్పష్టం చేసారు.

మాజీ సంస్థానాధీశులు లోకసభలో సమావేశమైనప్పుడు అనుకోకుండా తాము కూడా అక్కడ ఉండటం తటస్థించినదని తరచూ సమస్యపై తాము దరచూడి నిర్ణయాలు గైకొనలేదని మాత్రం తాము వారికి సలహా ఇచ్చామనీ తాను సమావేశంలో పాల్గొనలేదని కూడా ఆయన స్పష్టం చేసారు.

"సూయజ్‌నుండి సేనల ఉపసంహరణ తెలివిగల పనికాదు"

బ్రిటన్‌కు అమెరికా హితబోధ

వాషింగ్టన్, జూలై 22 (రాయిటర్)

సూయజ్ కాలువ తూర్పు ప్రాంతం నుండి సైనికులను ఉపసంహరించాలనే యోచన వివేకవంతమైంది కాదని బ్రిటన్‌కు అమెరికా చెప్పినట్లు అమెరికా విదేశాంగశాఖ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు

బ్రిటన్ స్థానంలో తాము ప్రవేశించే యోచన లేదని ఆయన అన్నారు. వియత్నామ్, న్యూజిలాండ్ దేశాలు మధ్య ప్రధాన పాత్ర వహించాలని అమెరికా స్పష్టం చేసినట్లు ఆయన చెప్పారు.

మహబూబ్‌నగర్ రాధరలు ప్రదర్శించని దుకాణాలపై చర్య

మహబూబ్‌నగర్, జూలై 22 సివిల్ సప్లైస్ శాఖ సిబ్బంది ఇటీవల ఆకస్మికంగా దుకాణాలను తనిఖీచేసి అవార్డు ధాన్యాల రేటుజాబితాను ప్రదర్శించని నలుగురు దుకాణ దారులపై కేసులు పెట్టారు.

పీలైనంత త్వరలో బీహార్‌లో ఎన్నికలు

ఎన్నికల ప్రధానాధికారికి సూచించినట్టు చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 22 (యు.ఎన్.ఐ.) వీలైనంత త్వరలో మధ్యాంతర ఎన్నికలను జరపడానికి ఏర్పాట్లుచేయవలసినదని ఎన్నికల ప్రధానాధికారిని ప్రభుత్వ కోరినట్టు హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో వెల్లడించారు

బీహార్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెడుతూ గత జూన్ 29న తేదీన రాష్ట్రపతి చేసిన ఉత్తర్వును పార్లమెంటు ఆమోదించడానికి ఉద్దేశించిన తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ఆయన పై విధంగా చెప్పారు

గత జనరల్ ఎన్నికలనుండి పక్షాలు పార్టీలు సూర్యోదయాల్లో ఆశ్చర్యకరీతి పక్షపాతవని శ్రీ చవాన్ అన్నారు. 85 మంది శాసనసభ్యులు పలుసార్లు పార్టీలు మారారు. అధికారం లోకివచ్చినపార్టీలు మధ్యవిధేయాలు వెలబోసడంవల్ల సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయలేకపోయాయని. అదువల్ల జనరాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టవలసి వచ్చినదని ఆయన చెప్పారు

చెనా ప్రజారోధృతి

న్యూఢిల్లీ, జూలై 22 (యు.ఎన్.ఐ.)

మూడోసారి కూడా చైనాలు గల చిన్న ఎర్రపుస్తకాలు భారత కస్టమ్స్ అధికారులకు విచ్చలవిడిగా పంపిణీ కలిగిస్తున్నవని ఎ.పి. వార్తాసంస్థ నివేదించింది

హాంకాంగ్, పెకింగ్‌రేడియో — అన్నిపై పులమండి యీ ఎర్రపుస్తకాలు ప్రతి రోజు వందలసంఖ్యలో ఇండియా పంపుతున్నది

ఈ పుస్తకాలు ప్రజలకు అందకుండా అడ్డుకోవడంలో ఇండియా విఫలమైనది

రచయితలు, వ్యాఖ్యాతలు, కార్మికులు యూనివర్సిటీ విద్యార్థులు-వివిధ రంగాలకు చెందినవారి చిరునామాల మీద యీ పుస్తకాలు వస్తున్నవని

చిత్రమేమిటంటే యీ పుస్తకాలు ఎరిగినవారు మాత్రమే వన్నెవారిలో అధికుల భాగ్యులు కమ్యూనిస్టు వ్యతిరేకులు.

పరారైన బొలీవియా మంత్రి చిలీ చేరిక

సాంటియాగో, జూలై 22 (ఎ.పి.)

గువేరా డైరీ క్యూబాకు అందజేసారనే నేరానికి గురైనట్లు బొలీవియా మంత్రి అంటోనియో అరుదాసీ నిన్న ఇక్కడకు చేరారు.

బొలీవియా అధికారుల కళ్ళుకప్పి గన కుశలవారం వాడు ఆయన సహోదరుడు జామీతో పాటు సరిహద్దులదాటి చిలీలో ప్రవేశించారు.

నిన్న ఇక్కడకు చేరుకున్నారు.

గువేరా డైరీని క్యూబా ప్రభుత్వం ప్రచురించడంతో బొలీవియాలో దానిపై పెద్ద దుమారం లేచింది.

చిలీలో రాజకీయ ఆశ్రయానికి అర్థిస్తానని తరలాస్తు విమర్శించ వచ్చని భావిస్తున్నారు.

కంపెనీల విరాళాల నిషేధంబిలుపై త్వరలో పార్లమెంటరీ పార్టీ చర్చ

న్యూఢిల్లీ, జూలై 22 (పి.టి.ఐ) రాజకీయ పార్టీలకు కంపెనీలు విరాళాలు ఇవ్వరాదనిని పేర్కొనడం నిజ ఉద్దేశ్యం బిలుపు పార్లమెంటుకి ఆ ప్రైవేటు బిల్లు కార్యక్రమం త్వరలో చర్చ జరగనున్నది.

లోక్‌సభలో ఈవర కేఆబిలును ప్రవేశపెట్టారు. చేటిమంచి అంశమైన వర్తకాల సమావేశాలలో దానిపై లోతైన చర్చ జరపవలసి ఉన్నది

యు పి వర్తకుల అరోపణ

లక్నో— త్వరలో జరగనున్న మధ్యాంతర ఎన్నికలతో సమకు అర్థిక పరిపాలన చేయవలసినదిగా వ్యాపార సంస్థలను ఉత్తరప్రదేశ్‌లోని పెద్ద రాజకీయ పార్టీలు కోరినట్లు తెలుస్తున్నది.

దానితో వ్యాపారులు ఏ పార్టీకి విరాళమివ్వాలో అనే సందేహంలో పడ్డారు.

గత జనరల్ ఎన్నికల వరకూ కాంగ్రెస్ పార్టీకే భారీయెత్తున, ఇతర పార్టీలకు స్వల్పంగా మాత్రమే సాయం పడుతూ వస్తూంది అయితే ఆతరువాత రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడడంతో ప్రధానమైన కొన్ని కాంగ్రెసేతర పార్టీలను కొప్పి ఎడం వ్యాపారులకు ఇష్టం లేకుండా ఉన్నది

ఎన్నికల లోపు వ్యాపారులు ఇచ్చే విరాళాలలో పెద్దమొత్తం సమకురావాలని కాంగ్రెసోళ్లు, ఎస్.ఎస్.పి., భారతీయ జనసంఘ్‌లోకు తున్నట్టు తెలుస్తున్నది

విల్సన్‌ను హత్య చేయగలమని బెదిరింపు

డర్హామ్ జూలై 22 (రాయిటర్)

బ్రిటన్ ప్రధాని హెరాల్డ్ విల్సన్‌ను కాల్చివేయగలమని బెదిరిస్తూ డర్హామ్ గని కార్మికుల ప్రధాన కార్యదర్శికి లేఖ వ్రాసినట్టు గనికార్మిక ఇక్కడ ప్రకటించారు డర్హామ్‌లో విల్సన్ ప్రధాని విల్సన్ ఇక్కడకు తిరిగి వచ్చిన తరువాత ఈ విషయం ప్రకటించారు

డర్హామ్‌లో విల్సన్ పర్యటించి నప్పుడు కట్టుదిట్టంగా రక్షణ ఏర్పాట్లు చేసారు

ప్రధాని విల్సన్‌కు యీ బెదిరింపు డర్హామ్ పోస్టుముద్రతో వచ్చిన ఉత్తరంలో ఉన్నది.

వెనుకబడిన తరగతుల కమిషన్‌కు విజ్ఞాపన పత్రం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జూలై 22

రాష్ట్ర అనే శ్రీ త్రిపురనేని రామస్వామి వెనుకబడిన తరగతుల అర్థం అర్థ్యతులు శ్రీ గోకులన్నన్న వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్‌ను కలుసుకొని ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు. ఆయుధాలను సరఫరా చేయాలనే

మన విదేశ విధానం మారాలి

అయ్యా

ఏ దేశాన్నయినా మనము మన పన్ని హిత దేశంగా పరిగణిస్తున్నామో ఆ దేశ రష్యా పాకిస్తానకు ఆయుధాల సరఫరా చేయదలచిందనే మా విదేశీయ విధానం ఎంత కపటమైనదో నేటి తెల్లమవుతున్నది

పాకిస్తాన్ దృష్టిలో భారత దేశం ఒక్కటే మన శత్రువు అది రష్యాకు తెలుసు అయినా రష్యా పాకిస్తానకు ఆయుధాల సరఫరా చేయనుంది. కేవలం పట్ల రష్యాకు నిజమైన మిత్రులవ ఉన్నది లేదని తెలుస్తున్నది పాకిస్తానకు చైనా, అమెరికాల మద్దతు మన పై పు తిప్పుకోవాలని వీరిని ఎక్కు ఇది భారత దేశ నీతి నియంత్రణలేని పనిలో లేదు ఆయుధాల సరఫరా వలన సంఖ్యా పై చెందిన పాకిస్తాన్‌ను ఓటు భారతను కూడా మన గుప్పిట ఉంచుకొనేదు. అని సోవియట్ వాయకులు స్పష్టపరచవలసి వస్తుంది.

అగ్రరాజ్యాలన్నీ మన దేశాన్ని, పాకిస్తాన్‌ను స్థాయిలోకి దిగజార్చుతున్నాయి. పాకిస్తాన్, భారత దేశం ఒకటేనా? అంటే మన మిత్రత్వం గా మనం భావిస్తున్న రష్యా కూడ పాకిస్తానతో మాట్లాడుతున్నదంటే మన విదేశీయ విధానంలో వున్న లోపాలేనా? మన విదేశీయ విధానం బలంగా, ధృఢంగా వుంటే పాకిస్తాన్‌కు ఆయుధాలను సరఫరా చేయాలనే

పాకిస్తాన్ సోవియట్ యూనియన్‌కు కలిగేదా?

పొత్తుకుదరని మూడు దేశాలు (వైదా అమెరికా, రష్యా) కుండి పాకిస్తాన్ అర్థిక, ఆయుధసహాయాలనుపొందగల్గుతున్నదంటే, పాకిస్తాన్ అవలంబిస్తున్న విదేశీయ విధానం పలిస్తున్నదనే అనుకోవాలి. ఈ మూడు దేశాలలో ఏ ఒక్క దానితో కూడా మనకు అర్థిక మిత్రత్వం లేదంటే మన విదేశీయ విధానం ఎంత ఘోరమైన స్థితిలో ఉన్నదో ఊహించవచ్చు. మీరు అణుబాంబు నిర్మించకూడదని అగ్రరాజ్యాలు వత్తిడిచేస్తే తలవొగ్గాము. మనమువారితో పాకిస్తాన్‌కు ఆయుధాలసరఫరాచేయకూడదని చెబితే వింటున్నారా? ఏమైన ఈ లోపం మనం అవలంబిస్తున్న విధానములో ఉన్నది. రష్యాని తీవ్రంగా చూసినవారువైదా మన విధానంమారితీరాలి.

యస్. సాంబశివరావు
[illegible]
నుంచెడు గ్రామం, పాలూరాబాద్
కాలూకా

* * *

వెనుకబడిన కులాల వారి కోషాలు

అయ్యా.

తెలంగాణ ప్రాంతంలోని వెనుకబడ్డ కులాలవారు అన్నిటికంటా ఇప్పుడు ఇ పడుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కిష్టమైనవారు దూరం కాగలవని పెట్టుకున్న ఆశలు నిరాశ అయినవి. అంటే అన్న ఉన్నవి కాని ఆలు పోటీ కలి అన్న సామెతలాగా తయారైంది. కావున యీ పేదలకొరకు ప్రభుత్వం కిస్తాలాగే ప్రయత్నించాలని అన్ని పార్టీల నాయకులు గ్రామాలలో సర్వటానికి అక్కడ అయుగుతున్న అన్నాయాలకూ పరిష్కారాలు పరిష్కరించాలనూ కూలీలకు పాలనూ విరివిగా పంచాలని కోరుతున్నాను

(గ్రామాలలో ఇంకా చేటికి ఉన్న బానిసత్వాన్ని తొలగించి అన్ని కులాలకు సమానంగా సమాన హక్కులు కల్పించాలని అన్ని పార్టీలనాయకులకూ విజ్ఞప్తి చేస్తున్నాను

మంత్రి నరసయ్య
ఆలేరు పురము

ఆదివాసీ మూపాతకు తెక్కించిన (బదు

సంవత్సరాలలో ఎన్ని అధిక మూపాలు టాయో, అవలు ఉండవో. కార్తాంతికులు వివరించాలి కుర్రవాడి వయస్సు ఎదు వంవత్సరాలకన్న ఎక్కువఉండదు లేక వయస్సు కాలుడు. చదువు పంధ్యలలో వయస్సుకు తగిన తెలివి తేటలున్నప్పటికీ కుర్రవాడిది మెత్తని స్వభావం అదే అంశాన్ని పుష్టిగా అమలపరచి చెప్పాలంటే, బాలురిలో చిన్న దౌర్బల్యం ఉంది. ఎవరు ఏది చెప్పినా తకీనని విశ్వసిస్తాడు.

* * *

బాలుడి తండ్రి మరణానంతరం సమస్థుడు, తలలు మార్చే రకం. కావ్యాలుల్కు లోని రామప్పతులు ఇతన

హిందీలో ప్రమాణ స్వీకారానికి వారణాసి కార్పొరేటర్ నిరాకరణ

వారణాసి, జూలై 22 (యు.ఎన్.ఐ)

వారణాసి మున్సిపల్ కార్పొరేషకు ఎన్నికైన ఇరవై మంది సభ్యులూ హిందీలో కాకుండా తమ మాతృభాషలోనే ప్రమాణ స్వీకారం చేస్తామని చెప్పి చివరకు తమ మాటనే నెగ్గించుకున్నారు.

వారిలో 19 మంది ముస్లిములు ఉన్నారు. వారందరూ తమకు తృతీయ భాషయినప్పటికీ ఉర్దూలోనే ప్రమాణ స్వీకారం చేసారు. మిగిలిన సభ్యులు బెంగాలీలో ప్రమాణ స్వీకారం చేసారు.

హిందీలోనే ప్రమాణ స్వీకారం చేయాలని చెప్పి మొదట పట్టుపట్టారు కాని సభ్యులు తమ మాతృభాషలోనే ప్రమాణ స్వీకారం చేస్తాము తప్ప హిందీలో చేయబోమని వారు స్పష్టంగా చెప్పారు.

పూర్తి ఇండోబస్తు ఏర్పాట్ల మధ్య జిల్లా మేజిస్ట్రేటు తమ గృహంలో నిన్న వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

చెకోస్లవేకియా పై యూరప్ కమ్యూనిస్ట్ పార్టీల సభ ఏర్పాటు యత్నాల విరమణ

పారిస్, జూలై 22 (రాయిటర్)

చెకోస్లవేకియా సమస్యను చర్చించే నిమిత్తం యూరోపియన్ కమ్యూనిస్టుపార్టీల సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న తన ప్రతిపాదనను ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టి నిన్న ఉపసంహరించుకున్నది.

ఆ ప్రతిపాదనపట్ల మూస్త్రిప్రాయంగా 14 దేశాల పార్టీలు సమ్మతి ప్రకటించాయని. అయితే ఇప్పుడే ఆ సమావేశం ఏర్పాటు చేయాలని గట్టిగా కోరివద్దని అపార్టీలకు సూచించినట్టు ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టి తన ప్రకటనలో పేర్కొన్నది.

పార్టీ కార్యదర్శి వాల్టర్ రాసెట్ చర్చలకు ప్రాగ్ వెళ్ళడానికి పూర్వం చేసిన ఆ ప్రతిపాదనను ఉపసంహరించుకోవడానికి ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టి క్రింది రెండు కారణాలు చూపింది.

"ప్రాగ్ విద్యార్థులను ఖండించిన వార్సా సమావేశానికి హాజరైన దేశాల పార్టీలతో చెకోస్లవేకియా పార్టీ ముఖాముఖి చర్చలు జరిపే అవకాశం ఉన్నది. 2 యూరప్ దేశాల కమ్యూనిస్టు, వర్కర్ల పార్టీల సమావేశాన్ని ఏర్పాటు చేసే అవకాశం ప్రస్తుతం కనిపించడ లేదు."

కొసిగిన్‌కు రస్సెల్ లేఖ

లండన్: వియత్నామ్‌లో అమెరికా దౌర్జన్యాన్ని ఖండించిన బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ ఇప్పుడు చెకోస్లవేకియా విషయంలో జోక్యం చేసుకోవద్దని రష్యాకు సూచించారు.

"చెకోస్లవేకియాపై సైనిక చర్యకై కొనే యోచన లేదని బహిరంగంగా ప్రకటించవలసినదిగా కోరుతున్నాను. అటువంటి ప్రకటనచే సే ప్రపంచశాంతికి పర్వదిన సమాధి శిథిలత తుగ్గుతుంది. అంతేకాక సర్దుబాట్లకు కమ్యూనిజం లో కాపు ఉన్నదనే విషయాన్ని అవుపరచడానికి కూడా దోహద మవుతుంది".

'త్రాగము. త్రాగనివ్వము'

పటన్‌చెరు, జూలై 22

ఇక్కడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు 260 మంది ఇటీవల ఇక్కడ జరిగిన ఒక సభలో "త్రాగము. త్రాగనివ్వము" అని దీక్షకై కొన్నారు.

గాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన ఈ సభకు ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి రాజారావు అధ్యక్షత వహించారు.

మద్యనిషేధం, జేనెక్ విద్య, జాతీయ సమైక్యత మొదలైన విషయాలపై పరోక్షదయ కార్యక్రమ శ్రీ సూర్యారావు పూపూజీ లక్ష్యాలను వివరించారు.

సంపూర్ణ మద్యనిషేధానికై ప్రయత్నిస్తామని హామీ ఇస్తూ "త్రాగము. త్రాగనివ్వము" అన్న నినాదంతో విద్యార్థులందరూ సమ్మతి చూపవలసినదిగా ఇచ్చారు.

బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి జి. యస్ మహాలక్ష్మి, ఉపాధ్యాయుడు శ్రీ ఎ. వెంకయ్య తదితరులు విద్యార్థులు ఈ సభలో ప్రసంగించారు.

"కోదండ" సంస్కృత పరీక్షకు గుర్తింపు

తూరు, జూలై 22

చిత్తూరులోని సంస్కృతభాషా ప్రచారిణి సభవారు నిర్వహిస్తున్న కోవిదపరీక్ష ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి విద్యా సంబంధ ప్రాథమిక పరీక్షకు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మరియు ప్రాథమికతకు ఉస్మానియా విశ్వవిద్యాలయంవారి "డిప్లోమా ఇన్ ఓరియంటల్ లాంగ్వేజెస్" (రెండు, మూడుపార్టులలో సంస్కృతంతో సమానంగా గుర్తిస్తూ రాష్ట్రప్రభుత్వం గత నెల ఉత్తర్వులు జారీ చేసినది.

వివిధ పాఠశాలల్లో సంస్కృత పండితులను నియమించడంకోసం అర్హతను గుర్తిస్తారు.

విద్యుచ్ఛక్తి కోసం గజ్వేల్ బ్లాకులో మరో రెండు గ్రామాల విజ్ఞప్తి

సంగారెడ్డి, జూలై 22

వ్యవసాయావసరాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడానికి సంబంధించిన కొన్ని పరతులకు అంగీకరించి విద్యుచ్ఛక్తి కార్యక్రమం కల్పించుటకు సదానికై గిరివల్లి, పొములపర్తి గ్రామాల ప్రజలు ముందుకు వచ్చారు.

ఇటీవల గజ్వేల్ లో జరిగిన మెదక్ జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో పై విషయం వెల్లడైనది.

కొత్త పథకాన్ని గురించి విద్యుచ్ఛక్తి డివిజనల్ ఇంజనీరు వివరాలు తెలియజేసారు.

జిల్లా కలెక్టర్ శ్రీ వి పి రామారావు అధ్యక్షత వహించారు.

గజ్వేల్ బ్లాకులో జరిగిన సంబంధించిన కార్యక్రమాలను అభివృద్ధి మండలి సమీక్షించినది.

హైకోర్టులో ఆల్విన్ ఫ్యాక్టరీ యజమానుల రిట్ ప్రోసివేత

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, జూలై 22

ఆల్విన్ ఫ్యాక్టరీ ఉద్యోగులు మూడు వేల మందికి పైగా కరువుభత్యం బకాయిల విషయంలో వేతనాల చెల్లింపు చట్టం క్రింద తమపై చర్య తీసుకోరాదన్న ఆదేశం జారీచేయాలని కోరుతూ ఫ్యాక్టరీ యజమానులు దాఖలు చేసిన రిట్ దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ జస్టిస్ నర్సారెడ్డి కొట్టివేసారు.

కరువుభత్య బకాయిలు కోసం ఉద్యోగులు ఇచ్చిన దరఖాస్తును పురస్కరించుకొని చట్టరీత్యా కార్యక్రమానికై కోరడానికి అధికారం కలదని పేర్కొంటూ దరఖాస్తును తోసివేసారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో భూసార పరిశోధన కేంద్ర స్థాపనకై సంకల్పం

అడ్డెర, జూలై 22

మహబూబ్‌నగర్ జిల్లాలో రైతులకు ఉపయోగపడేటందుకుగాను భూసార పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పాలని జాడచెర్ల మార్కెట్ కమిటీసంకల్పించినది.

మార్కెట్ కమిటీ ఉపసంహం ఇటీవల శ్రీ జి యోగానంద అధ్యక్షతన సమావేశమైనది. సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ కె రఘునాథరెడ్డి, శ్రీ ఎమ్ కృష్ణారెడ్డి, శ్రీ రాయపరెడ్డి, శ్రీ జి వీరయ్య, శ్రీ అన్నపరత్న, శ్రీ బి రామారావు ప్రభృతులు హాజరైనారు.

మార్కెట్ శాలూకు వివిధ కార్యకలాపాలను ఉపసంహం సమీక్షించినది.

తెలంగాణా ప్రాంతంలో వరంగల్, నిజామాబాద్ తర్వాత జడచర్ల మార్కెట్ వ్యాపార రీత్యా పెద్ద కేంద్రం.

1967-68 సంవత్సరంలో యీ మార్కెట్ పరంగా రెండుకోట్ల 83 లక్షల రూపాయల వ్యాపారం జరిగింది. మార్కెట్ యార్డ్‌లో ఎనిమిది రైస్ మిల్లులు ఉన్నాయి. శాలుగు నూనె మిల్లులు ఉన్నాయి. మార్కెట్ యార్డ్ విస్తీర్ణం 24 ఎకరాల వరకు ఉంటుంది. ఇందులో పెక్కు ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి.

మార్కెట్ కమిటీకి ప్రస్తుత అధ్యక్షులు శ్రీ జి. యోగానంద,

వె. ఎమ్. సి. ఏ. లో యోగాసన శిక్షణ తరగతులు

హైదరాబాద్, జూలై 22

నారాయణగూడా వె ఎమ్ సి ఏ లో ఆగస్టు 5వ తేదీనుండి వె ఎమ్. సి ఏ. అధ్యక్షులైన నారాయణగూడా వై ఎమ్ సి ఏ లో యోగాసన తరగతులు జరుగుతాయి. శ్రీ ఎస్. ఆర్. దీక్షితులు యోగాసనాలలో శిక్షణ ఇస్తారు.

లింగన్నపేట హైస్కూలు విద్యార్థి సంఘం

లింగన్నపేట, జూలై 22

సిరిసిల్ల తాలూకాలోని లింగన్నపేట హైస్కూలు విద్యార్థి సంఘం ఎన్నికలు ఇటీవల ప్రధానోపాధ్యాయుని అధ్యక్షతలో జరిగినవి. సహాయకారులుగా శ్రీయుతులు యం. రఘురామాచార్యులు, వి హనుమయ్య, జి బాలకిషన్ అధ్యక్షులుగా జి లక్ష్మీ కార్యదర్శిగా డి. లక్ష్మీనరసయ్య ఉపకార్యదర్శిగా ఎ. నాగభూషణ, ఆటల పాంస్కృతిక సాహిత్య కార్యదర్శులుగా పి. కిషన్ రావు, వి కృష్ణారెడ్డి, వి. రామారావు ఎన్నికైనారు.

దోమకొండ విద్యార్థి సంఘం

దేవరకొండ, జూలై 22

దోమకొండ జిల్లా పరిషత్తు పాఠశాలలో గత 19వ తేదీన ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి వి రామారావు సర్వ పేషణలో విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడుగా ఆర్. వేణుగౌడ్, ఉపాధ్యక్షుడుగా ఎం. శ్రీహరి, కార్యదర్శిగా యస్. రామచంద్రం, సాహిత్య కార్యదర్శిగా లక్ష్మీపతి, క్రీడా కార్యదర్శిగా యం. రాజేశం, గేమ్స్ కార్యదర్శిగా కె ఎస్ రాములు, సాంస్కృతిక కార్యదర్శిగా యం. జి. రాములు ఎన్నికైనారు.

కస్బానిర్మల్‌లో వనమహోత్సవం

అదిలాబాద్, జూలై 22

కస్బానిర్మల్ లోని అప్పర్ ప్రైమరీ స్కూలులో గత 19వ తేదీన వనమహోత్సవ కార్యక్రమం జరిగింది. గాంధీ పార్కునందు జరిగిన ఉత్సవానికి పురపాలక సంఘాధ్యక్షులు అధ్యక్షతవహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ డి. రాములు, పురపాలక సంఘం కార్యదర్శి కె. ముత్యంరెడ్డి సభలో ప్రసంగించారు.

వ్యవసాయరంగంలో గుంటూరుజిల్లా ప్రగతి

జిల్లా ఆర్థికాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధికి కలెక్టర్లు ఎక్కువ ప్రాధ్యత తీసుకోవాలి. వారు ప్రజల దగ్గరకు వెళ్ళి వారి కష్టసుఖములను తెలుసుకొని వారి సమస్యలన్ని వెంటనే పరిష్కరించి ఒక మాతన ప్రజాసేవా తత్పరతను అలవరుచుకొనవలెనని ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్ర అభివృద్ధి మండలి సమావేశంలో మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. టి. రాజు అన్నారు.

నిజంగా శ్రీ రాజు, ప్రజాశక్తి మనవారాష్ట్రానికి ఒక వరప్రసాదమని చెప్పకతప్పదు. పంచాయతీ సమితులు యీ మధ్య కొంచెము మందకొడిగా పని చేయుచున్నవి. కలెక్టర్లు రెవిన్యూ పనులు, తదితర పనుల భారముచే ఎక్కువ కాలమును అభివృద్ధి కార్యక్రమములకు వినియోగించలేకుండాయున్నారు. కాని ఇటీవల ప్రతిజిల్లాకు ఒక రెవిన్యూ ఆఫీసరును నియమించి రెవిన్యూ బాధ్యతలు అప్పగించుటవలన కలెక్టర్లు తమదృష్టిని, తమ కాలాన్ని అభివృద్ధి కార్యక్రమాలమీద కేంద్రీకరించ యటానికి వీలు కలుగుతున్నది

సమితి సమావేశాలు

జిల్లా అభివృద్ధి మండలి సభ్యులు సమితి సమావేశాలకు హాజరై సమితి సమస్యలన్ని సమగ్రంగా తెలుసుకొనుటచే ప్రజలలో ఒక నవజీవాన్ని, ఒక మాతన ఉత్తేజాన్ని కలుగజేయడానికి ఒక అవకాశం లభిస్తుంది. పంచాయతీ అధ్యక్షులు, ఇతర అధికారులు తమ గ్రామ వ్యవసాయ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి సమస్యలను అరమరిక లేకుండా అధికారులతో తెలుపు కొనుచున్నారు. కలెక్టరు, జిల్లా అధికారులతో సంప్రదించి వారి సమస్యలకు పరిష్కారమార్గమును అక్కడికక్కడే కనుగొనుచున్నారు. అంతేకాక అవసరమైన ఉత్తర్వులకుగూడ జారీచేయుచున్నారు. ఇది శుభావహమైన విషయము.

మురుగు పారుదల పథకములు

గుంటూరు జిల్లా అభివృద్ధి మండలి కలెక్టరు శ్రీ యం. వెంకటరత్నం, పరిషత్తు అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావుల నాయకత్వము క్రింద జిల్లాలో పెక్కు వ్యవసాయ పథకాలు నీటి పారుదల స్కీములు, ప్రజా సహకారముతో అమలు జరుపబడి వ్యవసాయ రంగంలో ఒక మాతన అధ్యాయం ప్రారంభింపబడింది.

మాగాణి భూములు, మురుగు పారుదల వలిగా లేక యత్నరాక 5 బస్తాల ధాన్యము కాలువడి తగ్గిపోతున్నది. దీనిని గమనించి జిల్లా అభివృద్ధి మండలి సభ్యులు జిల్లా అంతట పర్యటించి వేరు వేరుసమావేశాలలో ప్రసంగించి రైతులకు నచ్చజెప్పి అనేక మురుగు పారుదల పథకములను ప్రజల పూర్తి సహకారముతో ప్రారంభించి పూర్తి చేసారు.

దీనిలో ముఖ్యంగా 20 వేలఖర్చుతో కుదేరు మురుగు పారుదల పథకం, 20 వేల ఖరీదుగల రెడ్డిపాలెం మురుగు పారుదల పథకం, రు 10వేల ఖరీదుగల బ్రాహ్మణ కాలువ మురుగు పారుదల పథకం పూర్తిచేయబడినవి. ఈ కార్యక్రమముల ఫలితంగా 8వేల ఎకరాలకు మురుగుపారుదల సమస్య తొలగిపోయినది.

ఇవిగాక. దాదాపు రు. 35 లక్షలు విలువగల యాజలి మురుగు పారుదల పథకము, అప్పాపురము కాలువ కాగు రేయుపథకము, పడమర కాపట్లపథకము ప్రజల పూర్తి సహకారంతో జిల్లా అభివృద్ధిమండలి త్వరలో చేపట్టనున్నది. ఈ మురుగు పారుదల పథకాలన్ని పూర్తి అయినప్పుడు జిల్లాలో లక్ష ఎకరాలకు మురుగు నివారణ జరిగగలదు తద్వారా 50వేల టన్నులఅధిక ఆహారోత్పత్తి జరిగగలదు.

కాలువల చివర. భూములకు నీటి సరఫరా సరిగాలేక ప్రతిసంవత్సరం 80,814 ఎకరాలు దెబ్బతింటున్నవి. ఎకరాలాలు అరే 15 బస్తాలమంది 7 బస్తాలకు తగ్గిపోవుచున్నది దీనిని నివారించుటకు జిల్లా అభివృద్ధిమండలి. రైతులకు మరుగునీరు పంపుచేసుకొనుటకు అనుమతించినది.

అమృతలూరు సమితిలో 98 గొట్టపు బావులు, పొన్నూరు సమితిలో 6 గొట్టపు బావులు త్రవ్వబడినవి. నీటి పారుదల కాలువలకు ఎగువ భాగమున గండ్లు కొట్టకుండా కట్టుదిట్టమైన చర్యలుగూడ తీసికొనబడుచున్నవి.

జిల్లాలో దాదాపు 10 వేల ఎకరాల ఇసుకభూమి వృథాగా ఉన్నది. ఈ భూమి వంతటిని సాగుబడి క్రిందకు తెచ్చుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి చేబ్రోలు సమితిలో 102 ఎకరాలు వ్యవసాయం క్రిందకు తీసికొని రాబడినది తోటవారి పాలెం ఎమ్మెల్యేలు సంపింగు స్కీములక్రింద 6,500 ఎకరాలు అభివృద్ధి చేయుటకు గట్టి కృషి అభివృద్ధి మండలి చేపట్టినది.

భూముల అభివృద్ధి పథకాలు

నాగార్జునసాగరు ఆయకట్టు క్రిందకు రాని భూములు, జిల్లాలో 2 లక్షల ఎకరాలు కలవు, దీనిని అభివృద్ధి చేయుటకు జిల్లా అభివృద్ధి మండలి రు. 188 లక్షల ఖర్చు కాగల 19 పథకాలను తయారుచేసి ఆంధ్రప్రదేశ్ కేంద్రభూమి తనఖా బ్యాంకువారి ఆమోదం కొరకు పంపించింది. ఇవన్నీ ముఖ్యంగా కాలువల ద్వారా వృథాగా పోవు నీటినిపంపు చేసి వ్యవసాయానికి ఉపయోగించుటకు పనికి వచ్చునవే.

వీనిలో రు. 48 లక్షలు విలువగల మాచెర్ల, ఒంగోలు మంగళగిరి బావుల పథకం ఒకటి. దీనిక్రింద 3,580 ఎకరాలు అభివృద్ధిలోకి రాగలవు.

నిమకొండ కాలూకాలో రుళిలక్షలు ఖర్చు కాగల ములకలూరు, పుల్వాడ తెల్లకాడు, లిప్టు ఇరిగేషను పథకాలు, గలవు. ఒంగోలు కాలూకాలో రు. 26 లక్షలు ఖర్చు కాగల నిడమర్రూరు, వెల్లంపల్లి ముద్దిపాడు గంగిపాడు, చినగంజాము, లిప్టు ఇరిగేషనుపథకాలు చేపట్టబడును.

రు. 15 లక్షలు ఖర్చుకాగలవైన కుంటపురం వేటపాలెం స్కీము, రు. 22 లక్షలు ఖర్చు కాగల పడమర కాపట్ల కాలువ పథకం, రు. 6 లక్షలు ఖర్చుకాగల అప్పాపురం కాలువ అభివృద్ధి పథకం మొదలగునవి గూడ గలవు ఈ పథకాలన్నీ అమలు జరిగినవాడు జిల్లాలో 26,434 ఎకరాలు అదనంగా ఆయకట్టు క్రిందకు రాగలవు.

నాగార్జున సాగరు ఆయకట్టు

నాగార్జున సాగరు ఆయకట్టు క్రింద చేర్చిన 5.44 లక్షల ఎకరాలలో 4.88 లక్షల ఎకరాలు సాగరు నీటికి నోచుకొన్నవి. కొత్త ప్రాజెక్టు క్రింద యింత కాలం భూమి వినియోగం చరిత్రలో లేని క్రింద కూడా కాలేదు. ఆయకట్టు క్రింద భూములు అభివృద్ధి లోనికి తెచ్చుటకు రెవెన్యూ వ్యవసాయ, పరిశ్రమ నీటిపారుదల శాఖల సిబ్బంది రైతులకు కావలసిన పూర్తి సలహా, సహకారాలు నిచ్చుచున్నారు.

ప్రత్యేకమైన ఎస్. ఎల్. ఓ. 16 ఇ.ఆర్. 8, పి. హెచ్. 45, ఎన్. పి. 710. గోధుమ విత్తనములు వెటనే పరఫరా చేయబడినవి. 10,895 ఎకరాలలో పెసర, మిర్చి నువ్వులు పొగాకు మొదలైన 8 పంటలు పండించబడెను. 1968 జనవరినుండి జూన్ వరకు సాగు క్రింద భూములు కాగు చేసికొనుటకు రు. 82 లక్షలు రైతులకు అప్పులివ్వబడెను సాగరు ఆయకట్టు క్రింద రైతులకు మొత్తం రు. 252 లక్షలు అప్పు లివ్వబడెను.

రెండవ పంట అధికోత్పత్తి

నాగార్జున సాగరు నీటిని, ఈ సంవత్సరం ఫిబ్రవరిలో అదనంగా వదలుట వలన. కృష్ణా డెల్టాలో రెండవపంట క్రింద 1,48,814 ఎకరాలు సాగుచేయబడినవి. క్రిందటి సంవత్సరం 66,754 ఎకరాలు సాగుచేయబడినవి. రెండవ పంట క్రిందటి సంవత్సరముకన్నా మాటికి 86 పంటలు పెరిగినది మూడు పంటలు పండించబడినవి. మొదటి వరి, తరువాత పెసర తరువాత వరి పంటలు పండుటకు వీలయింది.

రైతులు ఎరువులు వాడకం విస్తారంగా పెరిగినది. క్రిందటి సంవత్సరం 58 వేల టన్నులు ఎరువులు వాడగా యీసంవత్సరం 75 వేల టన్నుల ఎరువులు వాడబడినవి. జిల్లామొత్తం మీద ప్రజలు అభివృద్ధిమండలులవల్ల ప్రత్యేక ఆసక్తినీ, అభిమానాన్నీ చూపుతున్నారు. నిజంగా ఇది హర్షింపదగిన అంశం.

కృష్ణాడెల్టా క్రింద రెండవ పంటకు నీటిని సరఫరాచేసిన తరువాత. 8 సంవత్సరాల నుండి భూముల రేట్లు నూటికి 40 నుండి 60 వరకు పెరిగినవి, తెనాలి రేపల్లె కాలూకాలలో 4 వేల ఖరీదుగల భూములు రు. 6 వేలు రు. 7 వేలు ఖరీదువరకు పెరిగినవి అలాగే నాగార్జునసాగరు క్రింద భూములు రు. 500 నుండి రు. 2 వేలు. 3 వేలువరకు పెరిగినది. ఈ విధంగా పెరుగుటవలన రైతులు ఆర్థికంగా బాగుపడుచేకాకుండా, కూలీలకు అన్ని కాలాలలో పనిపాటలు దొరుకుచున్నవి. ఆహారోత్పత్తి విరివిగా పెరుగుచున్నది. రెండు. మూడు సంవత్సరాలలో గుంటూరుసీమ బంగారుసీమ కాగలదని భారతదేశపు భాగ్యనగరంగా గూడా వీరుప్రతిపాదనలు సమర్థించుకొనుచున్నారనడంలో అతిశయోక్తిగాని అంత్యగాని లేదు.

గున్. గోపాల కృష్ణమూర్తి

పేరేదైనా, ఇది

ధృధారి

లేదా, లాభకారి అనండి



మెలుగు గావింపబడ్డ టైర్‌స్టోన్

టైర్‌స్టోన్

ట్రాన్స్‌పోర్ట్ ట్రక్కు టైరు

"సూపర్-టఫ్" అద్భుత రబ్బరుతో నిర్మింపబడింది

ఎక్కువ మైలేజి:

మెలుగు చేయబడ్డ, ఎక్కువే దృఢమైన క్రైడ్ కంపౌండ్ వలనయంతో అనేక అదనపు మైళ్ళు అదనం ఖర్చులేకుండా పోవచ్చును.

ఎక్కువ ట్రాక్షను:

ఒకే ఒక పట్టులాగని క్రైడ్ సమాన పట్టు, మెలుగైన ట్రాక్షను అలాగు రోడ్డుమీద పట్టు బలమెక్కువ లభిస్తుంది.

ఎక్కువసార్లు రిట్రెడులు:

ప్రతి టైర్‌స్టోన్ టైరులో ప్రత్యేక నిర్మాణ విధానముంది. దీనివల్ల అనేక సార్లు మళ్లీమళ్లీ రిట్రెడు చేయగల అవకాశము కలుగుతుంది. క్రొత్త టైరు కొనకుండా, అందుకయ్యే సొమ్ములో అతి స్వల్ప ఖర్చుతో క్రొత్త టైరు నుండి పొందే లాభం పొందవచ్చు.

టైర్‌స్టోన్-నాణ్యతకు, సేవకు పెట్టిన పేరు

Stronachs W-36 TL

చక్కగా వ్రాయుటకు!



పెగోడా

ఫౌంటెన్ పెన్ మరియు బాల్ పెన్‌లనే కొనండి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏజెంట్లు

పెన్‌క్రాఫ్ట్ ఏజెన్సీ (ఇండియా)

టర్కీ ఫ్యాక్టరీ రోడ్, అలీగఢ్, యూ.పి.

INTER PA-348 TL

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏజెంట్లు

జగదీష్ ఏజన్సీస్ (ఇండియా)

గులాబ్ చంద్ బిల్డింగ్, విజయవాడ-1

దేనా బ్యాంక్

వారి 195వ. బ్రాంచిని

షంషాబాద్ లో

(హైదరాబాదు జిల్లా)

మంగళవారము 23వ. జూలై 1968 నాడు

ప్రారంభిస్తున్నామని

ప్రకటిస్తున్నారు

హైదరాబాదులో మా రెండు బ్రాంచీలుగల చోట్లు:

* బ్యాంక్ స్ట్రీట్, సుల్తాన్ బజార్, హైదరాబాదు
* మహాత్మా గాంధీ రోడ్, సికిందరాబాదు

13 స్టేట్లలో 195 బ్రాంచీలతో జాతికి సేవ చేస్తున్నది

మొత్తము అమలులో ఉన్న పాలసీలు రు. 110 కోట్లకు మించినవి

దేనా బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్: దేనాబాంక్ బిల్డింగ్స్, 17, పార్లిమెంట్ స్ట్రీట్, న్యూఢిల్లీ-1.

ప్రవీణ్ చంద్ర వి. దాంధి, చైర్మన్

DB/TEL/100

THE CLOSING DATE has been extended to 16th AUGUST 1968

AYURVED SEVASHRAM'S

BUMPER OFFER

SEVASHRAM PRODUCTS REGD. TRADE MARK UDAIPUR

Due to the persistent demands from dealers all over India, and to honour the requests of our numerous patrons we have extended the closing date to 16th August 1968.

Entries received by post in Bombay upto the evening of 19th August 1968 will be valid.

All entry tokens and entry forms containing 31st July 1968 as closing date will be valid till 16th August 1968.

ACT FAST... AVOID DISAPPOINTMENT

Don't miss this opportunity to win one of the 1100 prizes worth over

Rs. 1,00,000

offered by

AYURVED SEVASHRAM PVT. LTD.

A bajaj GROUP ENTERPRISE

FIRST PRIZE

AN AMBASSADOR CAR



Remember, there is no sealed solution. The all-correct solution will be computed on electronic machines according to the majority verdict of the entrants themselves.

AYURVED SEVASHRAM PVT. LTD. UDAIPUR, VARANASI, HYDERABAD.

hercs-AS-80

టి.యస్.యల్.సి పబ్లిక్ పరీక్షా ఫలితాలు

HYDERABAD, July 22.
The following is the provisional list of Register Numbers of the candidates who appeared for the T.S.L.C. Public examination of Two Years Course under Integrated Secondary Grade held in March and are declared to have passed the examination completely.. These results were not released previously.

Secondary grade (Integrated scheme and syllabus)

1 to 19 21 to 27 29 to 55 60 61 63 65 67 68 70 to 78 80 82 to 93 95 to 99.

100 to 134 136 to 149 151 to 163 165 to 173 176 to 179 181 to 184 187 189 191 to 193 195 197 to 199.

201 to 241 243 to 247 249 to 259 261 263 265 to 273 274 276 277 279 to 288 290 291 293 294 to 297 299 to 301.

303 304 306 to 308 310 to 317 319 to 324 326 to 339 341 343 345 to 349 351 352 354 to 365 368 370 to 373 380 to 382 384 to 386 392 to 396 399.

402 403 405 407 to 413 416 to 418 421 423 426 to 428 430 435 439 460 to 466 468 to 475 477 to 491 493 497 499.

500 to 503 505 506 508 to 517 519 521 to 524 526 to 528 530 532 to 536 538 to 548 551 552 554 555 557 to 560 563 564 566 568 to 570 571 to 574 576 to 583 585 to 588 590 to 592 594 to 598.

600 to 613 616 to 618 621 to 625 630 to 634 636 639 641 642 644 647 650 654 656 to 658 660 661 663 664 666 to 668 670 671 673 to 675 678 to 680 682 to 684 689 690 693 696 699.

700 to 702 705 707 to 710 715 716 718 to 720 722 724 725 729 732 to 736.

988 990 991 996 999.

1000 01 02 04 10 to 12 14 to 16 21 22 25 26 32 33 38 39 41 44 to 46 49 to 53 54 56 57 64 to 66 68 71 to 91 94 to 96 98 99.

101 03 to 08 09 to 11 13 15 to 19 25 27 30 32 to 35 37 39 to 45 47 50 to 53 58 to 64 66 67 70 72 75 79 to 81 84 90 to 94 96 to 98.

200 02 to 05 07 to 12 14 to 16 19 to 62 64 to 73 75 to 77 80 81 84 86 87 91 95 97.

300 to 02 04 06 07 09 12 13 15 to 17 19 20 23 24 27 to 30 32 34 to 36 38 to 41 43 to 50 52 to 54.

407 to 09 11 13 21 to 26 28 29 31 32 34 37 39 to 41 43 to 46 48 to 53 54 to 60 62 to 67 69 to 76 78 to 83 85 to 89 91 to 93 95 to 99.

500 01 03 to 20 24 26 to 29 32 37 39 to 48 50 to 81 83 85 to 89 91 94 to 98.

600 to 03 06 to 11 13 15 to 17 19 20 22 23 25 28 to 33 35 to 40 42 43 45 46 48 51 52 54 58 60 to 62 65 67 to 69 72 73 75 78 to 80 82 85 86 88 89 91 to 95 97 to 99.

701 to 06 08 to 14 16 to 27 29 to 33 37 39 41 to 45 49 52 53 55 56 61 to 63 66 69 72 75 77 to 83 85 to 96 98.

800 05 07 10 12 18 20 21 33 37 38 40 47 51 56 57 59 66 71 73 77 80 83 85 88 to 90 94 97 98.

